


నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 27 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

# ఉగ్రవాదులను అంతమొందిద్దాం

### అమరులకు కొవ్వొత్తులతో సిపిఐ నివాళులు




**ప్రజాపక్షం/డిండి:** కేంద్ర ప్రభుత్వం నిఘా సంస్థల వైఫల్యం కారణంగానే కాశ్మీర్‌లోని పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారని, కేంద్ర ప్రభుత్వం నష్టనివారణ చర్యలకై పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్థాన్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి అన్నారు. శనివారం డిండి మండల కేంద్రంలో హైదరాబాద్‌శ్రీశైలం జాతీయ రహదారిపై కొవ్వొత్తులతో ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన భారత పౌరులకు నివాళులర్పించి కనకాచారి మాట్లాడుతూ చనిపోయిన వారికి కోట రూపాయలు, గాయపడిన పౌరులకు 25లక్షల నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. కాశ్మీర్‌లో పర్యాటకులను కిరాతకంగా చంపిన జిహాదీ పాక్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను గుర్తించి అంతమొందించాలని, ఉగ్రదాడికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని పపంచవ్యాప్తంగా ఒంటరి చేయాలని, వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాలపై ఆంక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాన్య పౌరులపై ఉగ్రవాదులు దాడులు హేయమైన చర్య అని, ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్‌లో అలజడి సృష్టించడమే పాక్ ప్రధాన ఉద్దేశ్యం అని ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని ధ్వజమెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న పౌరులంతా ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండించాలని కనకాచారి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సాకులు చెప్పితప్పించుకునే ప్రయత్నం చేయకుండా పాకిస్తాన్‌కి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో గాయలైన వారికి కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలు ముక్తకంఠంతో ఈ చర్యను వ్యతిరేకిస్తూ మద్దతు పలుకుతున్నాయని అన్నారు. మృతి చెందిన భారత పౌరుల కుటుంబాలకు భారత కమ్యూనిస్టు పార్టీ డిండి మండల సమితి పక్షాన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లే శైలేష్, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, హుస్సేన్, చక్రి, హనుమంత్, లింగమయ్య, జవహర్‌లాల్, వినయ్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవారికి వసంతోత్సవ సేవ



### చూడతరమా స్వర్ణగిరీశున్ని నిత్య కల్యాణ మహోత్సవం

### వైభవంగా శ్రీనివాసుడికి తిరు వీధి ఉత్సవ సేవ

### బంగారపు ఉయ్యాలపై ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చిన వెంకన్న

**ప్రజాపక్షం/యాదాద్రి :** యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం ఉదయం సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారు బావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం మన్యు సూక్త హోమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మన్లు మానేపల్లి మురళీ కృష్ణ, గోపికృష్ణలు తెలిపారు.





## భూభారతి చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

### పిఏపల్లి,గుడిపల్లి మండలాల భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** భూభారతి చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం పీఏ పల్లి,గుడిపల్లి మండల కేంద్రాలలో శనివారం భూ భారతి(భూమి హక్కు చట్టం2025)పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులకు కలెక్టర్ ముఖ్య అతిథిగహాజరై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి ఉన్న రైతులు లేని రైతులు సైతం భూ భారతి చట్టం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.చట్టం ఇదివరకే అమల్లోకి వచ్చిందని అయితే భూభారతి మాత్రం జూన్ 2 నుంచి అమలులోకి రానుందని తెలిపారు. ధరణిలో లేని అనేక వెసులు బాట్లు భూభారతిలో ఉన్నాయన్నారు. అధికారులు భూముల సర్వే కోసం వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి వారికున్న భూములను చూ పించి సహకరించాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్లపై ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిస్తూ ఇందిరమ్మ ఇండ్ల జాబిత పరిశీలనకు ప్రతి 200 మంది లబ్ధిదారులకు ఒక గెజిట్ అధికారిని నియమించామని వారు పారదర్శకంగా విచారణ చేసి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో ఇన్చార్జి రెవిన్యూ అదనపు కలెక్టర్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వర్ రావు,తహసిల్దారులు శ్రీనివాసరావు,మధు హాసిని ఎంపీడీవో చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## కాంటాలు వేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యంలో తాలు, చెత్త చేదారం లేకుండా 17శాతం తేమ రాగానే నిర్వహకులు సిరియల్ ప్రకారం కాంటాలు వేయాలన్నారు. జిల్లాలో వర్షాలు వచ్చే సూచనలు ఉన్నందున రైతులు టార్పాలీన్‌ను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అంతకు ముందు నేరేడుచర్ల హౌజ్ వేరింగ్ కార్పొరేషన్ గోదాంను సందర్శించారు. గోదాంకు వచ్చిన ధాన్యం వెంటనే దిగుమతి చేయాలని తెలిపారు. హమాలీలకు ఏమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సైదులు, ఎంపిడిఓ శ్యాంసుందర్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# నేడు ఎమ్మెల్సీ సత్యంకు అభినందన సభ

ప్రజాపక్షం/మునుగోడు : సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం శాసనసభ్యుల కోటాలో ఎంఎల్‌సిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు పిఆర్‌ఆర్ గార్డెన్‌లోఅభినందన సభ ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘంజిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను తెలిపారు. ఈ అభినందన సభకు ముఖ్య అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి హాజరవుతున్నారు. ఈ అభినందన సభకు సిపిఐ,కాంగ్రెస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కొరారు.

# మేడే విజయవంతం చేయండి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రెసిడెంట్ అంబటి సోమన్న అన్నారు. శనివారం పట్టణంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మేడే సన్నాహక సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే కార్మికుల పండుగ మేడే అని ఎందరో కార్మికుల త్యాగాల ఫలితంగా 8గంటల పనిదినాన్ని సాధించుకున్నామని, మేడే ఉత్సవంలో కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఐఎన్‌టీయూసీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ నూకపంగు నాగయ్య, పెరిక వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, పోలగాని వెంకటేష్‌గౌడ్, రాములు, రవి, జూలకంటి మల్లేశ్వరి ఉన్నారు.

# వేసవి క్రీడా శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: మే 1 నుండి జూన్ 6 వరకు జిల్లాలోని 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి రాంచందర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు పట్టణ ప్రాంతాలతో పాటు 10 గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోలని, పూర్తి వివరాలకు 900049111 2ను సంప్రదించాలని కోరారు.

# శని త్రయోదశి పూజలు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాల్లో శనివారం శని త్రయోదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో, అన్నపూర్ణ సహిత శివాలయంలో భక్తులు శని పూజలు, సకల దోషాల పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఓరుగల్లు మహాసభను విజయవంతం చేద్దాం

## మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మల్లయ్యయాదవ్



ప్రజాపక్షం/కోదాడ: రాష్ట్రంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా బిఆర్‌ఎస్ పార్టీ అండగా నిలిచింది. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్నా నాయకుడు కెసిఆర్ అని మాజీ ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ లు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో గడప గడపకు వెళ్లి బొట్టుపెట్టి బిఆర్‌ఎస్ సభకు హాజరుకావాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రేవంత్ సర్కార్ లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామన్నరు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపడంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, ఏలూరి వెంకటేశ్వరరావు, ఆరెలింగారెడ్డి, ఎస్‌కె నయీం, అల్వాల వెంకట్, మేధర లలిత, చింతల నాగేశ్వరరావు, ఇమ్రాన్‌ఖాన్, కర్ల సుందర్‌బాబు, ఉపేందర్‌గౌడ్, ఉపేందర్‌యాదవ్, కాసాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి, ఒకరికి గాయాలు



ప్రజాపక్షం/మునగాల: రోడ్డుమీద చనిపోయి ఉన్న గేదెను ద్విచక్రవాహనం ఢీకొట్టగా వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు కిందపడిపోగా వెనుకనుండి లారీ ఎక్కడంతో ఓ యువతి మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి ఆకుపాముల వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం తుందూరు గ్రామానికి చెందిన చెడే యశస్విని (24) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పని చేస్తూ హాస్టల్‌లో ఉంటుంది. మృతురాలు తండ్రికి బహుమతిగా ఇవ్వడానికి బుల్లెట్ బండి కొనుగోలు చేసి ఇంటికి తీసుకు వెళ్లడానికి తనతోటి ఎంప్లాయి బద్దుకొండ అచ్యుత్‌కుమార్ సాయంతో హైదరాబాద్ నుండి బయలుదేరారు. రాత్రి 12 గంటల సమయంలో ఆకుపాముల వద్ద అంతకు ముందే చనిపోయి ఉన్న గేదెకు బుల్లెట్ తగలగా మృతురాలు రోడ్డుమీద పడిపోయింది. అదే సమయంలో హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్తున్న లారీ అతివేగంగా మృతురాలు తలమీద నుండి వెళ్లగా తలమెద, కుడిచేయి పూర్తిగా నుజ్జు నుజ్జైంది. అచ్యుత్‌కుమార్‌కు స్వల్పగాయాలు కాగా, లారీ డ్రైవర్ లారీని వదిలి పారిపోయాడు. మృతురాలు బాబాయ్ చాడే సురేష్ ఫిర్యాదు మేరకు మునగాల ఎఎస్‌ఐ వెంకటరత్నం కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. మునగాల సిఐ రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# అభివృద్ధిలో పాలుపంచుకునే కాంట్రాక్టర్లను రక్షించాలి



ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ : ప్రభుత్వ అభివృద్ధిలో పాలుపంచుకునే కాంట్రాక్టర్లను రక్షించాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు డివిఎన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నల్లగొండసెంటర్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రభుత్వం కాంట్రాక్టర్ల సమస్యలపై చర్చించాలని, వారి బిల్లులు చెల్లించడం జటిలంగా అయినాయని, జిల్లా మంత్రులైన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పౌరసరఫరాల మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి జిల్లా అభివృద్ధిలో వివిధ పనులు చేసే కాంట్రాక్టర్లను రక్షించుకోవడంతోపాటు చిన్న కాంట్రాక్టర్లు రాష్ట్రం మొత్తంలో మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లు ఆర్ అండ్ బి లో 100 కోట్లు ఇస్తే 22 వందల బిల్లులు క్లియర్ అవుతాయని రోడ్ల మరమ్మతులకు ఐదు వేల నుంచి 20 లక్షల వరకు ఉన్నాయని, వాటిని వెంటనే ఇప్పించాలని ముఖ్యమంత్రి ఇతర మంత్రులను వేడుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డివిఎన్ రెడ్డిని జిల్లా సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ కృష్ణారావు, సిడిఐ చైర్మన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి కోశాధికారి సంతోష్ రెడ్డి నలగొండ చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి రంగారావు,సత్యనారాయణ, మెదక్ జిల్లా బాధ్యులు సత్యమయ్య, కోకాపేట వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా బిసిని నియమించాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు అనుకూలమైతే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలను నియమించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీ హక్కులకు ఉద్యమిస్తున్న సమయంలోఇప్పుడు బీఆర్‌ఎస్ పార్టీ కపట ప్రేమను నటిస్తూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసే విషయం నిజమైతే పార్టీ ఆవిర్భావం నుంచి అగ్రకులమైన వెలమ కులస్థులను ఆధిపత్యంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలను ఎన్నుకోని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈనెల 27న జరిగే బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో రాష్ట్ర అధ్యక్షునిగా బీసీని నియమిస్తూ వారి నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, మాలమహానాడు అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, నాయకులు మునిగంటి వెంకన్నగౌడ్, దాసరాజు జయరాజు, మహేష్, గొడిగె సంతోష్‌యాదవ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణభారతి ట్రస్టు అన్నదానం

ప్రజాపక్షం/కోదాడ: పేదల ఆకలి తీర్చేందుకు స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న అన్నదానానికి దాతలు సహకరించడం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్, ట్రస్టు గౌరవ సలహాదారులు పైడిమర్రి సత్యబాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో అర్వపల్లి భద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఆకలితో ఉన్న వారికి అన్నంపెట్టి ఆదుకోవడంలో మానసిక సంతృప్తి ఉంటుందని, పేదల ఆకలి తీర్చేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చారుగండ్ల రాజశేఖర్, పందిరి సత్యనారాయణ, రాయపూడి వెంకటనారాయణ, యాదా సుధాకర్, వెంపటి వెంకటనారాయణ, పత్తి నరేందర్, సాయి, కొత్తూరు శ్రీనివాసరావు, వంగవీటి లోకేష్, రవికుమార్, బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/చండూరు: మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా త్రీఫేస్ కరెంటు లేక ఇబ్బంది పడుతున్న పద్మశాలి మగ్గం నేస్తున్న వారికి మన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో లో వోల్టేజ్ ప్రాబ్లం లేకుండా వారికి మగ్గం నేర్చుకోవడానికి ఇబ్బంది లేకుండా త్రీఫేస్ కరెంటును శనివారం పొందడం జరిగింది కృతజ్ఞతగా కాలనీవాసులంతా మన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, చండూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచులు కల్వకొండ జనార్ధన్,నల్లగంటి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, బూతరాజు వేణు పాల్గొన్నారు.

# కూలర్ల బహుకరణ

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ : పానగల్లులోని శ్రీ వెంకటేశ్వర వేద పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం రుద్ర సేన ఆధ్వర్యంలో తొమ్మిది కూలర్లను ప్రధాన ఆచార్యుల వారికి అందజేశారు. ఈ సందర్భంగా రుద్రసేన చైర్మన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ వేదం పఠించే విద్యార్థులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, ఆ ఛాయా సోమేశ్వరుని ఆశీస్సులతో మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో ముందుముందు ఇంకా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం రుద్రసేన సభ్యులు ప్రధానాచార్యులను, ఆధ్యాపకులను సన్మానించారు, వేద విద్యార్థులకు ఫలాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రుద్రసేన సభ్యులు గంట్ల అనంతరెడ్డి, శ్రీనివాస్ శర్మ, అడ్వకేట్ రమణ, గుండగోని సోమశేఖర్ గౌడ్, నోముల వెంకటేశ్వర్లు, కాసర్ల శేఖర్ రెడ్డి, మల్లె బోయిన హరిబాబు, బిస్తు రవి, ధారా వెంకట్, బోనగిరి మహేందర్, పర్వత్ రెడ్డి, భరత్ రెడ్డి, మణికుమార్ రెడ్డి , వేద పాఠశాల ప్రధానాచార్యులు, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 28న (సోమవారం) ప్రజావాణి రద్దు

**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి(ఆర్‌ఓఆర్) చట్టం పై అవగాహన సదస్సులు గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నందున ఈ నెల 28వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి, ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని, అధికారులకు సహకరించాలని కోరారు.

## భూ భారతిపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ మోటకొండూరు:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సును మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు సబ్ రిజిస్టర్ తహసిల్దార్ నాగా దివ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొననున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు, ఎన్జీవోలు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ ప్రముఖులు, అన్ని రంగాలలోని వ్యక్తులు రైతుల అవగాహన సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** పిఎసిఎస్ చందుపట్ల సంఘ పరిధిలోని గౌస్ నగర్ గ్రామ సభ్యుడు చీర్కా రాంరెడ్డి(70) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ మేరకు వారి కుటుంబ వారసులకు రూ.30,000లను సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుండి పిఐడి చైర్మన్ మందడి లక్ష్మి నర్సింహ్మా రెడ్డి ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పిఐసి మెంబర్స్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, భూర్గు సౌజన్య లక్ష్మారెడ్డి, సిబ్బంది సీఈఓ నల్లమాసు రాములు, గుర్రం నాగరాజు, సయ్యద్ హనీఫ్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** బీఆర్ఎస్ పార్టీ 25వ సంవత్సరం వేడుకల్లో భాగంగా హనుమకొండ లోని ఎల్కతుర్తిలో నేడు జరగబోయే రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 25వ సంవత్సరం వేడుకల్లో భాగంగా హనుమకొండ లోని ఎల్కతుర్తిలో నెడు జరగబోయే రజతోత్సవ భారీ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామశాఖ, పార్టీ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బయలుదేరాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుదె బాలన రసింహ, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మన్నె శ్రీధర్, బిఆర్ఎస్వివి మండల అధ్యక్షులు బాల్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.




## చేనేత కార్మికుల పథకాలు, సమస్యలను పార్టీ అజెండాలో చేర్చాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్రంలో భూదాన్ పోచంపల్లి కేంద్రంగా వివిధ ప్రాంతాల్లో తయారయ్యే చేనేత పట్టుచీరలు, ఇక్కత్ కాటన్ మార్కెట్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అందజేసే పథకాల వివరాలను గులాబీ పార్టీ చేనేత విభాగం ఎజెండాలో చేర్చాలని కోరుతూ శనివారం హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ భవనంలో పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు మాజీ వార్డ్ మెంబర్ కొంక లక్ష్మి నారాయణ గులాబీ పార్టీ 25 సంవత్సరాల తెలంగాణ పండగ జరుపుకుంటున్న సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వ్యక్తిగత ఇన్చార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. దేశంలో వ్యవసాయం తర్వాత అంతటి ప్రాధాన్యం ఉన్న పరిశ్రమ చేనేత పరిశ్రమనే కాపాడాలనే లక్ష్యంతో స్వాతంత్ర్య కాలం అనంతరం కూడా అన్ని ప్రభుత్వాలు పనిచేస్తున్నారని ప్రస్తుతం చేనేత పరిశ్రమ, టెక్స్టైల్స్, మిల్లు వస్త్రాల దెబ్బకు తీవ్రంగా నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ పలు అంశాలను వినతి పత్రంలో పేర్కొన్నారు. చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం వచ్చేలా ప్రతి సమస్యకు పరిష్కారం చూపేలా గులాబీ పార్టీ ఎజెండాలో చేనేత విభాగాన్ని చేర్చాలని ఆయనతో విన్నవించుకున్నారు.

## పేద ముస్లింలకు న్యాయం కోసం వక్ఫ్ కొత్త చట్టం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పేద ముస్లింలకు మేధం మేలు జరిగేలా వక్ఫ్ బోర్డు సవరణ చట్టం చేశారని బిజెపి పార్టీ ఉట్కూరు అశోక్ రెడ్డి తెలిపారు. పోచంపల్లి టౌన్ లో పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఓ ఫంక్షన్ హాల్ లో శనివారం వక్ఫ్ సుధార్ జెన్ జాగరన్ అభియాన్ కార్యశాల నిర్వహించారు. కమిటీ కన్వీనర్ చెరుకు రాము గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య ముఖ్యఅతిథిగా పాల్గొనీ మాట్లాడుతూ 2018 సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ నివేదిక ప్రకారము భారతదేశంలో ఎనిమిది లక్షల ఎకరాల పైగా వక్ఫ్ ఆస్తులు ఉన్నాయని వీటి విలువ రూ 10 లక్షల కోట్ల పైనే ఉంటుందని అన్నారు. అలాగే 31 శాతం ముస్లింలు ఇప్పటికీ చాలా పేదవాళ్లుగా నివసిస్తున్నారని అయినా లక్షల కోట్లు విలువైన వక్ఫ్ ఆస్తులు వారి అభ్యున్నతికి ఉపయోగించ లేదని అవినీతి అక్రమాలకు 80 శాతం వక్ఫ్ ఆస్తులు



అన్యాక్రాంతమయ్యాయని దాదాపు 70 శాతం వక్ఫ్ ఆస్తులు చట్ట విరుద్ధంగా అక్రమాలకు గురయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్స్ చీటుకుల అంబదాస్ ఇడ్డమూని అంజి యాదవ్, టౌన్ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్ కుమార్, చిక్క కృష్ణ, ఎన్నం శివకుమార్, గంజి బసవలింగం, నోముల గణేష్, తండా రమేష్, రచ్చ సత్యనారాయణ, గొలనుకొండ ప్రభాకర్, బండిరాల సుశీల, చేరాల లింగయ్య పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయ రికార్డుల పనితీరు భేష్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మెయింటెన్ చేస్తున్న రికార్డుల పనితీరు సంతృప్తికరంగా ఉందని ఇదే విధమైన మెరుగైన విధి నిర్వహణను మండల వ్యాప్తంగా ఉన్న అధికారులందరూ కొనసాగించాలని జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణ అధికారి యన్. శోభారాణి సూచించారు. మండలములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును శనివారం సందర్శించిన ఆమె మండలములో ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్ట్ క్రింద సెలెక్ట్ కాబడిన వంకమామిడి గ్రామ పంచాయతీ కార్యదర్శితో రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్తు కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను కార్యాలయ రికార్ధులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తపరుస్తూ అన్ని మండలములలో ఇదే విధముగా రికార్డులు నిర్వహించవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాపర్తి భాస్కర్, కార్యాలయ సూపరింటెండెంట్ ఎ.సత్యనారాయణ రెడ్డి, మండల వైద్యాధికారి డా.శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి యండి.మజీద్, సీనియర్ అసిస్టెంట్ అపర్ణ, కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన చెట్లు

### ఆదుకోవాలని కోరుతున్న రైతన్న

**ప్రజాపక్షం/పెద్దఅడిచెర్లపల్లి :** మండలంలోని చిలకమర్రి శివారులో గల పాలపాటి తండా వద్దగల వ్యవసాయ పొలంలో టేలంలో చెట్లు దగ్ధమై రైతు ఆందోళన గురి అవుతున్న సంఘటన చోటుచేసుకుంది .బాధిత రైతు మెగావాత్ రామచంద్రనాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.సర్వే నెంబర్ 132 లోని వ్యవసాయ పొలంలో దాదాపు 15 సంవత్సరాల నుండి 32 చెట్లను పెంచుతూ వస్తుండగా శుక్రవారం నాడు ఒక వ్యక్తి గుట్టు చప్పుడు కాకుండా నిప్పు అంటించినట్లు ఆయన ఆరోపించారు.అట్టి వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఒక్కొక్క చెట్టు దాదాపు 30 వేల నుండి 50 వేల వరకు ఖరీదు



చేస్తుందని చెట్లు అన్నీ కలిపి దాదాపు 12 నుండి 13 లక్షల వరకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లు కాలిపోవటానికి కారణమైన వ్యక్తిపై చర్య తీసుకుని తనకు న్యాయం జరిగేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



## 30 నుంచి అక్షర వేసవి శిబిరం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఈనెల 30 నుండి మే 30 వరకు జిల్లా కేంద్రంలో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్‌కెఆర్ కన్స్ట్రక్షన్ సహకారంతో వేసవి శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని ఏవిఎం పాఠశాలలో 4వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్, ఓరియంటేషన్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్, కరాటే, కంప్యూటర్స్, ధ్యానం, యోగ, ఢ్యాన్స్, వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు శిబిరం ఇన్‌చార్జీ పాల్వాయి వెంకట్ 7036259922ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, శిబిరం కన్వీనర్ బత్తుల ఉపేందర్, సుభాష్ చంద్రబోస్, క్యాంప్ ఇన్‌చార్జీ పాల్వాయి వెంకన్న, నజీర్ బాషా, తిరుమల రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగయ్య, ఉపేంద్రచారి పాల్గొన్నారు.

## టిఎంఒఎ రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ మీసేవా ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా జిల్లా కేంద్రంలోనికి చెందిన శ్రీ సాయి వాసవి మీసేవ కేంద్రం నిర్వహకులు గొట్టిపర్తి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవా ఆపరేటర్ల సమస్యల పరిష్కారనికి కృషి చేస్తానని చెప్పారు. గత 14 సంవత్సరాలుగా వివిధ హోదాలో మీ ఆపరేటర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, మీసేవా ఆపరేటర్స్ పిట్టల శ్రీకాంత్, సట్ల నరేష్, జంపాల అంజి, గోనే సాగర్, కృష్ణ, నాని, హరీష్, నాగయ్య, సురేష్, సత్యనారాయణ, వంశీ, జానకిరెడ్డి పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ చందంపేట మండలం పిఏసిఎస్ సెంటర్ గుంటుపల్లి గేటు వద్ద ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం మండల తహశీల్దార్ గోవర్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని సూచించారు. పిఏసిఎస్ సెంటర్ అధికారులతో మాట్లాడి కేంద్రాలకు వచ్చిన రైతులను ఇబ్బందులు పెట్టకుండా చూడాలని, రాబోయే రెండు, మూడు రోజుల్లో వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని త్వరితగతిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హుమేర, ఆపరేటర్ అనిల్, పిఏసిఎస్ సెంటర్ ఇంచార్జీ పృధ్వి, రైతులు ఉన్నారు.





## దేవాలయ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/మునుగోడు: మండలంలోని చీకటిమడి గ్రామంలో ఉన్న రామాలయం దేవాలయానికి సంబంధించిన సర్వేనెంబర్ 315 లోని నాలుగు ఎకరాల 20 గుంటల భూమి కలదు ఇట్టి భూమిలో అదే గ్రామానికి చెందిన వ్యక్తులు కబ్జా చేసి గుడిసెలు, గడ్డివాములు వేసి కబ్జా చేశారని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని దేవాలయ భూమిని కాపాడాలని కోరుతు గ్రామ పెద్దలు,ప్రజలు కలసి తహసిల్దార్ నరేందర్‌కు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు.

## ఆది యాదగిరి దశదిన కర్మలో సిపిఐ నాయకులు



ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, జనగామ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఆది సాయన్న తండ్రి ఆది యాదగిరి దశదిన కర్మ కార్యక్రమంలో శనివారం సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, బాలరాజులు పాల్గొని యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, స్వామి, శ్రీను, కొమురయ్య, గ్రామశాఖ కార్యదర్శి స్వామి, చంద్రయ్య, రామచంద్రు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ గ్రామ శాఖ ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/ మర్రిగూడ : ఈనెల 20న సిపిఐ సీనియర్ నాయకులు కాగు ఎల్ల య్య అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో వారి కుమారుడు కాగు సత్తయ్య కుటుంబం నికి 5 వేల ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి సిర్పవాడ నర్సింహ, సహా కార్యదర్శి ఐతపాక హరి,మాజీ ఉప్పసర్పంచి రామిడి లింగ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కదారి యాదయ్య, నాయకులు అలవాలా నర్సింహ, ఎలిమినేటి కార్తీష్ రెడ్డి, మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.



# చెట్లను చంపుతున్న పత్తి విత్తనాల కంపెనీలు

బతికి ఉన్న చెట్లకు ఇనుప మొలల దెబ్బలు

వృక్షో రక్షతి రక్షిత:

రిపోర్టర్ ఆంజనేయులు






ప్రజాపక్షం/చందంపేట: చందంపేట మండలం పత్తి విత్తనాల కంపెనీ వారు చెట్లకు ప్రాణ నష్టం చేస్తున్నారని రోట్ల వెంట ప్రభుత్వాలు కోట్లు ఖర్చు చేసి చెట్లను పెంచుతూ వాటిని పెంచి పెద్ద చేయడం జరుగుతుందని ఇలాంటి పరిస్థితులలో చెట్లకు పత్తి విత్తనాల కంపెనీలు వారి విత్తనాల ప్రచారం కోసం ప్లాస్టిక్ పేర్లతో కంపెనీల బోర్డులను ఏర్పాటు చేసి చెట్టుకు నట్లు బోల్టులు బిగించి ప్రతి చెట్టుకు మొలలు కొడుతూ బోర్డులను ఏర్పాటు చేస్తూ చెట్లకు ప్రాణనష్టం కలిగిస్తున్నారని, ఇదేమి తెలియనట్లు అధికారులు చోద్యం చూస్తున్నారు. గత ప్రభుత్వంలో హరిత హారం పేరుతో ఎన్నో మొక్కలను నాటి వాటిని రక్షించిన తరుణంలో ఇప్పుడు మాత్రం ఎదిగిన చెట్లకు మొలలు దింపుతున్న అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. తక్కువ ఖర్చుతో పత్త విత్తనాల కంపెనీలు ఇటు చెట్లకు నష్టం చేస్తూ అటూ ప్రభుత్వాన్నికి నష్టం కలిగిస్తూ ప్రకృతిని నాషనం చేస్తున్నారు. చెట్లకు బోర్డుల ఏర్పాటు, మొలల దించడం వంటి వాటిని పర్యావరణ అధికారులు, మండల అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారే తప్ప విత్తన కంపెనీలపై ఏటువంటి చర్యలు తీసుకోవడం లేదు. గ్రామం నుండి మొదలు పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా చెట్లకు ప్రాణ నష్టం కలగకుండా అధికారులు చొరవ తీసుకొని ఎలాంటి బోర్డులను చెట్లకు పెట్టకుండా చర్యలు తీసుకొని చెట్లను రక్షించాలని, చెట్లు ఉంటేనే మానవాళి మనుగడ ఉంటుందని ఎలాంటి వ్యాపార ప్రకటనలను చెట్లపై పెట్టకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజాపక్షం రిపోర్టర్ బందెల ఆంజనేయులు కోరారు. ఇప్పటికైన అధికారులు చొరవ తీసుకొని విత్తన కంపెనీలు చెట్లకు ఏర్పాటు చేసిన బోర్డులను తీసివేసి చెట్లను రక్షించాలని కోరారు.

# సమ్మర్ క్యాంపులు జ్ఞానాన్ని పెంపొందిస్తాయి



ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్ : చిన్నారులకు వి బి ఎస్ సమ్మర్ క్యాంపులు నిర్వహించడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందిస్తాయని యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ ఆర్గనైజర్ ప్రీతి ప్రశాంత్ పేర్కొన్నారు. పట్టణంలోని హౌస్ ప్రేయర్ చర్చ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విబిఎస్ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలకు మానసిక ప్రశాంతత కోసం సమ్మర్ క్యాంపులు దోహదపడతాయని అదేవిధంగా ఇలాంటి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. చిన్నారులకు పలు అంశాల పైన అవగాహన కల్పించడంతో పాటు బైబిల్ కి సంబంధించిన పలు విషయాలను నేర్పించడం ద్వారా జ్ఞానాన్ని పొందుకుంటారని తెలిపారు . అదేవిధంగా వారికి ఆటపాటలు నేర్పించి ఉత్తేజపరచడం అభినందనీయమన్నారు. ప్రతి వేసవిలో ఏర్పాటు చేసే ఇలాంటి కార్యక్రమాలకు తల్లిదండ్రులు తమ పిల్లలను పంపించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సుందర్. వినోద్, బందీల డానియల్, వెంకటయ్య, జాన్, శ్రీహరి, దాని, మధుసూదన్, ప్రభావతి, కలమ్మ, సుజాత, జానకి, స్పందన పాల్గొన్నారు.

## దొంగల బీభత్సం

ప్రజాపక్షం/మోటకొండూరు : మోటకొండూరు మండలంలోని మాటూరులో శనివారం తెల్లవారుజామున 2నుండి 3 గంటల ప్రాంతంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగల మూట 7 ఇళ్లలో దొంగతనంకు పాల్పడ్డారు. పోలీసులు అరెస్టు చేశారు. బాలమణి, చల్ల ఉప్పయ్య, రామయ్య, పెంటమ్మ, అంబాల రాజయ్య, వడ్ల రమేష్, వడ్ల శివాని ఇండ్లలో దొంగతనం చేసినట్లు మోటకొండూరు ఎస్ ఐ ఉపేందర్ తెలిపారు. 50 తులాల వెండి, 80 వేల నగదు దొంగిలించబడినట్లు, వెండి నగదు మొత్తం విలువ 1లక్ష 10వేలు ఉంటుందని కేసు నమోదు చేసి డిసిపి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో క్లూస్ టీమ్లు వేలిముద్రలు సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.



## ఎద్దుల పంపిణీ

ప్రజాపక్షం/అడ్డగూడూరు : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన గూడ సోమయ్య, కూటికంటి నాగయ్య, వేముల నాగయ్య, కుంభం శ్రీశైలం, బొడ్డు అవిలయ్య, ఆకుల మల్లయ్య , పాటి లక్ష్మారెడ్డి రైతులకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ & ఎనిమల్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ పద మటి పావని వెంకట్ రెడ్డి సహకారంతో శ్రీకృష్ణ గో సేవ ట్రస్ట్(గోశాల) నుండి రైతులకు వ్యవసాయం కొరకు ఒక్కొక్కరికి ఒక జత ఎద్దులని ఇప్పించడం జరిగినది. వారికి కోటమర్తి రైతు పక్షాన గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.






## కాల్పులు విరమించి చర్చలు జరపాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై కాల్పులు విరమించి చర్చలు జరపాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ ప్రజా సంఘాల ఐక్యవేదిక, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం కర్రెగుట్టపై డీఆర్జీ, సీఆర్పీఎఫ్, బస్తర్ ఫైటర్స్ బలగాలను కాల్పులు విరమించి వెంటనే వెనక్కి రప్పించాలన్నారు. మధ్యభారతంలో అమాయకులైన వందలాది మంది ఆదివాసీలను కేంద్ర బలగాలు చంపడం ఆపాలన్నారు. మావోయిస్ట్ పార్టీ కాల్పులు విరమించి చర్చలకు సిద్ధమైనందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారితో చర్చలు జరపాలన్నారు. కార్యక్రమంలో అంబటి నాగయ్య, వేనేపల్లి పాండురంగారావు, సీహెచ్.సుధాకర్‌రెడ్డి, రామయ్య, ప్రభాకర్, మౌజం హుస్సేన్, జ్వాలా భిక్షమయ్య తదితరులు ఉన్నారు.

## కారు ఢీకొని ద్విచక్రవాహనదారుడు మృతి



ప్రజాపక్షం/చివ్వెంల: కారు ఢీకొని ద్విచక్రవాహనదారులు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని గుంజలూరు స్టేజీవద్ద చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాసాయిగూడెం గ్రామానికి చెందిన భిక్షం (53) నామవరం గ్రామానికి శుభకార్యానికి వెళ్లి వస్తూ గుంజలూరు స్టేజ్ వద్ద రోడ్డు దాటుతుండగా హైద్రాబాద్ నుండి విజయవాడ వైపుకు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో భిక్షం అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రజతోత్సవ సభ విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/చివ్వెంల: నేడు వరంగల్ ఎల్లతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు భూక్య నాగు నాయక్ అన్నారు. శనివారం మండలంలోని మొగ్గయ్యగూడెం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షులు ఉప్పలయ్య, భూక్య వెంకన్న, శిగ శ్రీను, అంజయ్య, చిన్నవాల్యా, వెంకటనర్సు, బ్రహ్మాచారి, లక్ష్మి, ముత్తమ్మ పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



ప్రజాపక్షం/అనంతగిరి: చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామానికి చెందిన దేవులపల్లి రామ్మూర్తి (45) శుక్రవారం ఉదయం గేదెలను వెతుక్కుంటూ వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి వాయిలసింగారం ఊర చెరువులో పడిపోగా ఈతరానందున నీటి మునిగిపోయాడు. శనివారం అనంతగిరి పోలీసులు, గ్రామస్తులు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుని భార్య దేవులపల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నత్త నడకన మార్కెట్ నూతన భవన పనులు

**ప్రజాపక్షం / ఉండవెల్లి :** అల్లంపూర్ చౌరస్తా లోని వ్యవసా మార్కెట్ యార్డులో నూతన భవన నిర్మాణ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. రెండు సంవత్సరాలైనా పనులు జపం చేయడం వలన అధికారులకు భవనాలు కరువయ్యాయి. రైతు విశ్రాంతి భవనంలో అధికారులు నిధుల నిర్వహణ చేపడుతూ కాలం వెలువేస్తున్నారు. ఈ నూతన భవన నిర్మాణ పనులు కాంట్రాక్టర్ సబ్ కాంట్రాక్టర్ కి ఇవ్వడం వలన ఆలస్యం చేస్తూ నాణ్యతలేని పనులు కొనసాగుతున్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లతో సబ్ కాంట్రాక్టర్ పనులను ఇస్తాను సారంగా నిర్వహిస్తున్నారు. ఇట్టి పనులు 90 లక్షల విధులు మంజూరైన సబ్ కాంట్రాక్టర్లు పనులు చేయడంతో అందరికీ మామూలు ఇచ్చుకుంటూ పన్నులు నాణ్యత లేకుండా చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మార్కెట్ యార్డ్ నుంచి మంచినీళ్లు కరెంటు ఉపయోగించుకుంటూ అధికారులకు వాటా ఇస్తూ చేతులు దులుపు వేసుకుంటున్నాడు. ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఇటుక



సిమెంటు పరిశలన చేయాల్సి ఉండగా చూతూ మంత్రంగా పరిశీలన చేసి స్లాబ్ పనులు పూర్తి చేశారు. ఇంకా చేయాల్సిన పనులు ఫ్లోరింగు కరెంటు సర్వీసింగ్ విండోస్ కిటీకీలు దర్వాజాలు తదితర వంటి పనులు చేయాల్సి ఉంది. పనుల లో పురోగతి లేకపోవడం వలన నేడు కూడా పనులు నిలిచిపోయాయి. అధికారుల నూతన కార్యాల భవనము నిర్మాణము కోసము నిరీక్షణతో వేచి చూస్తున్నారూ. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే భవన నిర్మాణ పనులు పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# 30న హెడ్ ఆఫీస్ వద్ద నిరసన దీక్ష, మహా ధర్నాను జయప్రదం చేయండి



**-సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కార్మిక సంఘాల జేఏసీ నాయకుల పిలుపు**

**-పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం**

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని కోలిండియా జీతాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు భూక్యా రమేష్, సతీష్ లు పిలుపునించారు. శనివారం సింగరేణి పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ జెఏసి నాయకులు సతీష్, భూక్యా రమేష్ మాట్లాడుతూ. అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరిపి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచారని, ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని జెఏసి ఆద్వర్యంలో పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ నెల 30 తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన దీక్ష చేపట్టి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గూగులోత్ సక్రాం, సంజీవ్, శేఖర్, రాజేష్, పద్మ, భాస్కర్, బన్ను బాబురావు, నాగలక్ష్మి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్‌బిఐటి కళాశాల వార్షికోత్సవం





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా యూనివర్సిటీ ప్రో॥ అప్పారావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఏడాది కళాశాల సాధించిన ప్లేస్‌మెంట్స్, జాతీయ స్థాయిలో ఎస్‌బిఐటి కనబర్చిన ప్రతిభ పట్ల సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తు తరం కళాశాల నుంచే రూపుదిద్దుకుంటుందని ఆయన తెలిపారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైందని వారి ఎదుగుదలను నిర్ణయిస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి మాట్లాడుతూ అటానమస్ హోదా కలిగిన తమ కళాశాల విద్యార్థులకు అన్ని విధాలా తోడ్పాటు నందిస్తుందన్నారు. అధునీక ల్యాబ్స్, లైబ్రరీ, అనుభవం కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని ఆమె తెలిపారు. విద్యార్థిగా అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి ప్లేస్‌మెంట్లు వచ్చేలా కృషి చేస్తున్నామని , తల్లిదండ్రులు తమ కళాశాలపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రణాళికలు రూపొందించి అమలు పరుస్తున్నామన్నారు. మొదటి సంవత్సరం నుంచే కోడింగ్, అప్టిట్యూడ్ పై శిక్షణ అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ స్ట్రింగ్ బోర్డ్ ఐటిసి అకాడమీ, హనివెల్, మ్యాంగో డిబి, ఐబిఎం వంటి ప్రపంచ స్థాయి సంస్థలతో తమ కళాశాల అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుని విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేవలం డిగ్రీ ల కోసం కాకుండా పూర్తి స్థాయి ఇంజనీర్లను అందించడానికి ఎస్‌బిఐటి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహ నగరాలకు దీటుగా విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు అందించడంలో ఎస్‌బిఐటి ముందు వరుసలో నిలిచిందన్నారు. వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్,జె. రవీంద్రబాబు, ఎస్. శ్రీనివాసరావు, హెచ్‌వోడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జనజాతరలో అధిక సంఖ్యలో పాల్గొనాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 28న నల్లగొండలో జరిగే పూలే, అంబేద్కర్ జనజాతరలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుశురాములు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా జనజాతర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయులు ఎదుర్కొన్న కుల వివక్షతలే వారిని శక్తివంతులుగా చేశాయన్నారు. సమసమాజ స్థాపనే ధ్యేయంగా సామాజిక పోరాటాలకు పదును పెడుతూ కుల వివక్షతలపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో నూకల వేణుగోపాల్‌రెడ్డి, రాజు, మునీర్, వెంకటప్పయ్య, కృష్ణ, కోడిరెక్క మల్లయ్య, దేవయ్య, వెంకటయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి అవగాహన సదస్సుకు రైతులు హాజరు కావాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** ఈనెల 28న యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించనున్న భూభారతి అవగాహన సదస్సులో రైతులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ధరణి స్థానంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని శనివారం విలేకరులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటలకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు చట్టంపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. మండల పరిధిలోని ప్రజలంతా ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని భూభారతి చట్టంతో భూ సమస్యలు ఎలా పరిష్కరించుకోవచ్చో తెలుసుకోవాలని అన్నారు.

# అక్రమ మోటర్ల తొలగింపు మిషన్ భగీరథ ఎఇ రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శి నాగరాజు

**ప్రజాపక్షం/మానవపాడుః** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం అమరవాయి గ్రామంలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ కు ఫ్లూ కంట్రోల్ వాల్ తీసివేసి, ఎలక్ట్రికల్ మోటార్స్ ఉపయోగించి నీటిని వాడే వారి ఇండ్లకు వెళ్లి కరెంట్ మోటర్ల కనెక్షన్స్ కట్ చేయడం జరిగింది. ఫ్లూ కంట్రోల్ వాల్ పెట్టించుకోవాలి అని తెలియ చేయడం జరిగింది. లేనియెడల 5000 రూపాయల జరిమాన విధించడం జరుగుతుంది. అని మండల స్పెషల్ ఆఫీసర్ మిషన్ భగీరథ ఏఈ రఘువేంద్ర చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో అమరవాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు పంచాయతీ సిబ్బంది వాటర్ లైన్ మేన్ పాల్గొనడం జరిగింది.

# మద్దూరు కొర్విపాడు గ్రామస్తులకు ఎల్ఓసి అందజేత

ప్రజాపక్షం/మానవపాడుః జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం కొర్విపాడు గ్రామానికి చెందిన పెద్ద రామోజీరావు ఆపరేషన్ కొరకు 3,00,000/ రూపాయల ఎల్ఓసి కాపీ అందజేశారు. అలాగే మద్దూరు గ్రామానికి చెందిన చెన్నప్ప ఆపరేషన్ కొరకు 4,00,000/ రూపాయల ఎల్ఓసి కాపీ అందజేశారు. ఎల్ఓసి అందుకున్న లబ్దిదారులు ముందుగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయ్ దు పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉండవెల్లి సింగిల్ విండో ఛైర్మన్ గజేందర్ రెడ్డి, పుల్లూరు రఘురెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకుడు వల్లూరు కిషోర్, జిల్లా మత్స్యశాఖ ఛైర్మన్ గోపాల్ , పల్లెపాడు ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సెక్టార్ ఆఫీసర్లు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి

**-సిపి సునీల్ దత్**



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని తద్వారా శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సెక్టార్ ఇంచార్జ్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి సునీల్ దత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు, ఎప్పుడు ఏ క్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనార్ధలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డు కట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కేసు విచారణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తద్వారా బాధితులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల్లో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాల్లో ఎటువంటి ఆటంకాలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలన్నారు. ఆన్ లైన్ మోసాలు, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలన్నారు. చిన్న చిన్న భూమి వివాదాలు సైతం పెద్ద సమస్యగా తలెత్తే అవకాశం ఉంటుందని స్థానిక అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. సిసి కెమెరాల ఏర్పాటు కోసం స్థానికులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. విజబుల్ పోలీసింగ్ , పోలీస్ పెట్రోలింగ్ మరింత పకడ్బందీగా అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో ఉంటాయన్నారు. సున్నిత అంశాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే స్టేషన్ హౌజ్ ఆఫీసర్ దృష్టికి తీసుకు రావాలన్నారు. రాత్రి వేళల్లో నిర్మానుష్య ప్రాంతాల్లో గస్తీ పెంచాలని అసాంఘిక కార్యకలాపాలపై క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని సిపి ఆదేశించారు. రాత్రి సమయాల్లో ఏటిఎం సెంటర్లు, బ్యాంకులను సందర్శించాలని, బస్టాండు, రైల్వే స్టేషన్ పరిసరాల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఆర్‌పి ఏసిపి రవీందర్‌రెడ్డి, సిఐ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద 'సెక్షన్ 163' అమలు

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బిటిఈటీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న డిప్లొమా రెగ్యులర్ సి 21 స్కీమ్ నాలుగు, ఐదు, ఆరు సెమిస్టర్స్, సి 24 స్కీమ్ సెకండ్ సెమిస్టర్, ఈఆర్ 2020 ఫస్ట్ సెకండ్ ఇయర్ ఎండ్ పరీక్షల (ఏప్రిల్ 2025) సందర్భంగా ఆయా పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమల్లో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 28న ఉదయం ఏడు గంటల నుంచి మే మూడు సాయంత్రం ఏడు గంటల వరకు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో ఆయా పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురు మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, డిజెలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని సిపి తెలిపారు. పరీక్ష సమయంలో ఆయా పరిసరాలలో ఇంటర్‌నెట్ సెంటర్లు, జిరాక్స్,స్టేషనరీ షాపులు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 అమలు చేస్తున్నట్లు సిపి తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సిపి తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందని సిపి తెలిపారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కందాళ



**-వరంగల్ సభకు అధిక సంఖ్యలో తరలి రండి**
**-జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధు**

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ఆంధ్ర పాలకుల కబంధ హస్తాల నుండి ఉద్యమ పోరాటాలతో విద్యార్థుల ఆత్మ బలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకునేందుకు సాగిన ఉద్యమంలో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు మార్చటాన్ని తెలంగాణ ప్రజలంతా గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పాలకులకు తగిన గుణపాఠం చెప్తారని పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, రాజారాం గ్రామాలలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధు పర్యటించారు. ముందుగా బచ్చోడు గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన విగ్రహం కాకుండా, బిఆర్ఎస్ హయంలో తెలంగాణ ప్రభుత్వంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నియంత పోడకలను ప్రజలు గమనించాలని సూచించారు.రెండో ఏడాది కావస్తున్న, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందక ఆదరణ కోల్పోయిన ప్రభుత్వమని విమర్శించారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడాన్ని ప్రజలంతా గమనించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ స్ఫూహను మరిపించడానికి పరాయి పాలకులు అన్నిరకాలుగా ప్రయత్నించారు. దానికి విరుగుడుగా తెలంగాణ తల్లి ఆవిర్భవించిందని, మేధావులు, కవులు, కళాకారులు యోచించి, చర్చించి తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక, సామాజిక నేపథ్యంలోంచి ఉద్యమ అవసరంగా 2007లో తెలంగాణ తల్లి రూపాన్ని తీర్చిదిద్దుకున్నాం. ఆ రూపాన్ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం అనవసరమని ఆయన మండి పడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రూపొందించిన విగ్రహాన్ని ఈ ఈ బచ్చోడు గ్రామంలో ఏర్పాటుచేసిన, కుమ్మరికుంట్ల రామకృష్ణ, తోట శ్రీను, జక్కుల యాదగిరి, అనపర్తి కొండలు, అంగిరేకుల రమణ ఈ విగ్రహ కమిటీ సభ్యులకు ప్రతేక అభినందలు తెలిపారు. అనంతరం రాజారాం గ్రామంలో కొత్తగా నిర్మించిన బిఆర్ఎస్ దిమ్మెను ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడుతూ..27 న జరిగే వరంగల్ రజితోత్సవ సభకు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని, సభ ముగిసిన అనంతరం జాగ్రత్తగా అందరూ ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షులు బానోత్ రవి (ఆర్మీ రవి), మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మాజీ పంచ నాయక్,భారావత్ శంకర్, కృషిదర్ రెడ్డి, బచ్చోడు గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి, సీనియర్ నాయకులు అంగరేకుల రమణ రావు, అనపర్తి కొండలు, నందిపాటి లక్ష్మీనారాయణ, అంగిరేకు ఉపెదర్, ఈడబోయిన ఉపేందర్, కుమ్మరికుంట్ల అప్పయ్య, సందు రాజు, యువ కార్యకర్తలు, సాయి విజయ్, యశ్వంత్, మహేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయపద్రం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బూర్గంపాడు, అశ్వారావుపేట మాజీ ఎంఎల్ఏ, తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ ఛైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు వరంగల్ ఎలకతుర్తి క్రాస్ రోడ్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు.

# ఏఎంసి చైర్మన్‌కు పితృవియోగం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు తండ్రి యరగర్ల పిచ్చయ్య (93) శనివారం మృతిచెందారు. పిచ్చయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు యరగర్ల హన్మంతరావు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పని చేస్తున్నారు. పిచ్చయ్య మృతి పట్ల పలువురు నాయకులు, స్థానికులు సంతాపం తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై సర్వే



**ప్రజాపక్షం/కామేపల్లి :** మండల పరిధిలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మండలంలో చురుకుగా కొసాగుతుంది. మండల వ్యాప్తంగా ఆదర్శ గ్రామం పొన్నెకల్ గ్రామంలో 59 మంది లబ్దిదారులను గుర్తించి పనులు కొనసాగిస్తుండగా, మిగతా 23 గ్రామ పంచాయితీలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కోటాలో 557 మంది లబ్దిదారులను ఎంపిక చేసి క్షేత్రస్థాయిలో పంచాయితీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామంలో ఎంపీవో, తాళ్లగూడెం ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రెడ్డి శనివారం సమగ్ర సర్వే నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులను గుర్తించి ఉన్నత అధికారులకు సమాచారం పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తాళ్ళగూడెం పంచాయితీ కార్యదర్శి విజయ్, మాజీ వార్డు సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య, పారిశుద్ధ్య కార్మికుడు పెరుగు వెంకటేష్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమాఖ్య కొత్త సారథులు ఎన్నిక



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని భైరవునిపల్లి గ్రామ సమాఖ్య సంఘం చైతన్య గ్రామ సమాఖ్య అధ్యక్షురాలుగా మల్లెబోయిన పుష్ప, ఉపాధ్యాక్షురాలిగా కుక్కల మణేమ్మ, కార్యదర్శిగా ఆలేటి శ్రీ లక్ష్మి, సహాయ కార్యదర్శి గా పూజ ల భాగ్యమ్మ, కోశాధికారిగా పొట్టపింజర రజనీ లు అదే విధంగా ఓం సాయి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు గా బోమ్మ కవితా, ఉపాధ్యాక్షరాలుగా గండు మౌనిక, కార్యదర్శి గా బాలేబోయిన దివ్య శ్రీ, కోశాధికారిగా బాలిన సూజత లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఐకేపీ సీసీ లు వెంకట్రావమ్మ, పెద్దపాక వెంకటేశ్వరరావు, వీఓఏలు మరికంటి శైలజ, గోపి నాగలక్ష్మి, గ్రూప్ లీడర్లు బుర్ర విజయమ్మ, పొలంపల్లి సునిత, ఆలేటి అలివేలు, కుంచం రాంబయి, బాలిన లలిత, బాలిన నాగలక్ష్మి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

# ఒక్క రోజే 403 దరఖాస్తులు




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ ప్రభు త్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సులకు దరఖాస్తులు పొటేతుత్తున్నాయి. శనివారం మండలం లోని పైనంపల్లి, మోటాపురం, శంకరగిరితండా గ్రామాలలో జరిగిన సదస్సుకు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. వివిధ సమస్యల పై రైతులు దరఖాస్తులు అందించారు. పైనంపల్లి లో 200, మోటాపురం103, శంకరగిరితండా 100 దరఖాస్తులను అందించారు. వీటిలో ఎక్కువగా సాదా బైనామా దరఖాస్తులు అధికంగా ఉన్నాయి. ఈ సదస్సు లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. రాజేశ్వరి పరిశీలించారు. రైతుల వద్దకు వెళ్లి దరఖాస్తుల ఏ అంశాల పై ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లు వి.వెంకటేశ్వర్లు. తర్జల్ హుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, మోటాపురం సొసైటీ చైర్మన్ భాగం హేమంతరావు, పైనంపల్లి సోసైటి చైర్మన్ నాగుబండి శ్రీనివాస్ రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.